తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 128 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 7 -12-2024 వెల: 5/రూ -



2లో

## సర్కారును ఎలా ఎదుర్కొందాం?


రేపు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీ



## మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌కు 50 రోజులు

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా.. 75% వినతుల పరిష్కారం

2లో



## గంటకు 1,100 కిలోమీటర్ల వేగం!

భారత్‌లో హైపర్‌లూప్ ఏర్పాటు దిశగా కీలక అడుగు

410 మీటర్ల టెస్ట్ ట్రాక్ పూర్తి చేసిన ఐఐటీ మద్రాస్

ముంబై %-% పుణె మధ్య తొలి దశ హైపర్‌లూప్ నిర్మాణం



2లో

# ఆ 45 టీఎంసీలూ ఏపీవే

### కృష్ణా డెల్టాకు గోదావరి జలాల మళ్లింపుపై కేడబ్ల్యూడీటీ ముందు తేల్చిచెప్పిన ఏకే గోయల్

అమరావతి: కృష్ణా డెల్టాకు గోదావరి నుంచి మళ్లించే 80 టీఎంసీలకుగాను.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మిగిలే 45 టీఎంసీల కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతాయని కేడబ్ల్యూడీటీ%-%2కు రాష్ట్ర ప్రభుత్వం తరఫు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ (ఏకే) గోయల్ స్పష్టం చేశారు. విభజన చట్టం 11వ షెడ్యూలులోని ప్రాజెక్టులకు ఆ 45 టీఎంసీలను వినియోగించుకోవచ్చునని చెప్పారు. జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ)%-%2 విచారణ శుక్రవారం కొనసాగింది. ఏపీ ప్రభుత్వం తరఫు సాక్షి ఏకే గోయల్‌ను తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. కృష్ణా డెల్టాకు గోదావరి నుంచి 80 టీఎంసీలను మళ్లిస్తున్నందున నాగార్జున సాగర్ నుంచి ఆ మేరకు కృష్ణా డెల్టాకు విడుదల చేసే నీటిని తగ్గించుకోవచ్చు కదా అంటూ తెలంగాణ న్యాయవాది అడిగిన ప్రశ్నలకు తగ్గించుకోవచ్చునని గోయల్ చెప్పారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను మళ్లించిన సంవత్సరంలో మాత్రమే.. సాగర్ నుంచి విడుదల చేసే నీటిని తగ్గించుకోవచ్చునని చెప్పారు.

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే

# యాజమాన్యందే బాధ్యత

### డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు.. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

### ఆరు నెలల్లోనే నిందితులకు శిక్ష పడేలా ఏర్పాట్లు

- పీఈటీల లాగా డ్రగ్స్ గుర్తించేవారిని నియమించాలి
- రాణాల్లో డాబు, దర్పం ప్రదర్శిస్తే తోపలేసెయ్యండి
- ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకే.. నేరగాళ్లకు కాదు
- హోంగార్డుల రోజువారీ వేతనం వెయ్యికి పెంపు
- ప్రమాదంలో చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు
- ట్రాన్స్‌జెండర్లకు ఇందిరమ్మ ఇల్లు: సీఎం రేవంత్ రెడ్డి
- 2వేల మందితో ఎస్డీఆర్ఎఫ్.. వాహనాల ప్రారంభం



హైదరాబాద్: "డ్రగ్స్, గంజాయి కేసుల్లో శిక్షల శాతం తక్కువగా ఉంది. సదరు కేసులు కూడా నాలుగైదేళ్ల విచారణ తర్వాత న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇకపై అలా కుదరదు. డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. 6 నెలల్లో నిందితులకు శిక్షలు పడేలా వీటి ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించాం. అంతేనా..



2లో

# మళ్లీ రైతాంగం భగ్గు

### శంభు నుంచి ఢిల్లీకి 101 మంది రైతుల పాదయాత్ర

బారికేడ్లు పెట్టి ఆపేసిన పోలీసులు

వాటిని తొలగించి ముందుకు సాగేందుకు అన్నదాతల యత్నం

అడ్డుకున్న పోలీసులు.. బాష్పవాయువు ప్రయోగం.. ఆరుగురు రైతులకు గాయాలు

## కన్నడనాట మళ్లీ

# కుర్చీలాట!

సీఎం పోస్ట్ కోసం డీల్ కుదిరిందన్న డీకే

అలాంటిదేమీ లేదన్న సీఎం సిద్ధరామయ్య

మీలో మీరు ఒప్పందాలు చేసుకొంటూ పోతే మేమెందుకు?: హోంమంత్రి పరమేశ్వర ఫైర్

పాలనను, ప్రజాక్షేమాన్ని పక్కనబెట్టి సీఎం కుర్చీ కోసం కర్ణాటక కాంగ్రెస్ నేతల కుస్తీ



హైదరాబాద్: కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ కుర్చీలాట మొదలైనట్టు కనిపిస్తున్నది. కేపీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ముడా, వాల్మీకి కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మెడకు కేసులు

2లో



# కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం

రేవంత్ కుసంస్కారంతోనే విగ్రహ దిగ్బంధం: కేటీఆర్

నివాళులర్పించే తీరిక కూడా రేవంత్‌రెడ్డికి లేదా?

ఏడాదైనా 'అంబేద్కర్ హస్తం' తెస్తలేరెందుకు?

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఎందుకు నిలిపివేశారు?

ప్రశ్నించినవారిని అణచివేయడమే ప్రజాపాలనా?



# మళ్లీ రైతాంగం భగ్గు

న్యూఢిల్లీ: కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు కేంద్రం చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌తో రైతన్న మరోసారి గర్జించాడు. పంజాబ్-హరియాణా సరిహద్దులోని శంభు శిబిరం నుంచి రైతులు శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ దిశగా పాదయాత్ర (జాతా) ప్రారంభించారు. కొంతదూరం సాగగానే హరియాణా పోలీసులు అడ్డుకున్నారు. అయినా రైతులు అడుగు ముందుకేశారు. దీంతో పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఎనిమిది మంది రైతులు గాయపడ్డారు. దరిమిలా పాదయాత్రను శుక్రవారం ఒక్కరోజు నిలిపివేస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు. అంతకుముందు ఉదయం 101 మంది రైతులు తమ సంఘాల జెండాలను చేతబట్టి 'చలో ఢిల్లీ' పాదయాత్ర మొదలుపెట్టారు. అయితే పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించి.. బారికేడ్లు, ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. 'సత్నాం వాహెగురూ' అని నినదిస్తూ రైతులు ముందుకు కదిలారు. బారికేడ్లను వారిలో కొందరు తొలగించారు. ఇనుప వలను గగ్గర్ నదిపై నిర్మించిన వంతెనపైకి విసిరేశారు. అయితే తొలి అంచె వరకే వారు ముందుకెళ్లగలిగారు. ఆ తర్వాత వారు అడుగు కూడా వేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఓ రైతు సాహసంతో పోలీసు బలగాలు ఏర్పాటుచేసుకున్న తాత్కాలిక షెడ్‌పైకి ఎక్కాడు. టియర్ గ్యాస్ గోళాల ప్రయోగంతో పొగ సోకకుండా చాలా మంది రైతులు గోనె సంచులను కళ్లు, నోటికి అడ్డుపెట్టుకుని అటూ ఇటూ పరుగులు తీశారు. పోలీసులు నీటి ఫిరంగి వాహనాలను కూడా మోహరించారు. అంబాలా జిల్లా అంతటా నిషేధాజ్ఞలు విధించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు. యాత్ర సాగే తొమ్మిది గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్, ఎస్‌ఎంఎస్ సేవలను నిలిపివేశారు. దీంతో శుక్రవారం యాత్రను సస్పెండ్ చేస్తున్నట్లు రైతు సంఘం నేత సర్వన్‌సింగ్ పంధేర్ ప్రకటించారు. గాయపడిన ఆరుగురు రైతులను ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సమావేశమై తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తాయన్నారు. ట్రాక్టర్‌ట్రాలీలను తీసుకురాకుండా యాత్ర చేపడితే తమకు అభ్యంతరం లేదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు చెందిన బీజేపీ నేతలు ప్రకటించారని.. ఇప్పుడు పాదయాత్రను కూడా అడ్డుకున్నారని ఆక్షేపించారు. ఇంకోవైపు.. ఖనౌరీ వద్ద చేపట్టిన తన ఆమరణ దీక్షను సంయుక్త కిసాన్ మోర్చా నేత జగ్జీత్‌సింగ్ దల్లెవాల్ శుక్రవారం కూడా కొనసాగించారు. కనీస మద్దతు ధరకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని.. రైతు రుణాలను మాఫీ చేయాలని.. రైతులకు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని.. అన్నదాతలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని.. కరెంటు చార్జీలు పెంచకూడదని.. 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించాలని.. 2020-21లో ఉవ్వెత్తున జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలని.. యూపీలోని లఖీంపూర్ ఖేరీలో 2021లో చోటుచేసుకున్న హింసాకాండ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి రైతులు శంభు, ఖనౌరీ వద్ద మకాం వేసి ఉద్యమిస్తున్నారు. ఫిబ్రవరి 18న కేంద్రప్రభుత్వ ప్రతినిధులు వారితో చర్చలు జరిపారు. ఆ తర్వాత వారి వద్దకు ఎవరూ రాలేదు. కాగా.. 'చలో ఢిల్లీ' యాత్రకు జైరాం రమేశ్ మద్దతు ప్రకటించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ఇవ్వాలన్నారు.

## కన్నడనాట మళ్లీ కుర్చీలాట!

బిగుసుకొంటున్న నేపథ్యంలో అధిష్ఠానం కూడా ముఖ్యమంత్రి మార్పునకు యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే, పాలనను, ప్రజాక్షేమాన్ని, గ్యారెంటీల అమలును పక్కనబెట్టి ముఖ్యమంత్రి పదవి కోసం కాంగ్రెస్ నాయకులు ఇలా కుస్తీ పడటమేంటని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. డీకే శివకుమార్‌ను ఇటీవల ఓ జాతీయ మీడియా ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో యాంకర్ ఆయన్ని ప్రశ్నిస్తూ.. 'కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. మరి జీవితాంతం ఇలాగే డిప్యూటీ సీఎంగానే కొనసాగుతారా?' అని అడిగారు. దీనిపై డీకే స్పందిస్తూ.. 'ఎప్పుడూ డిప్యూటీగా నేను ఎందుకు ఉంటా? రాష్ట్రంలో పార్టీ గెలిచిన వెంటనే మా (సీఎం సిద్ధరామయ్యను ఉద్దేశిస్తూ) మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది.

## ఆ 45 టీఎంసీలూ ఏపీవే

గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించే ఒప్పందం 1978 ఆగస్టు 4న ఉమ్మడి రాష్ట్రంలోనే బేసిన్‌లోని రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిందన్నారు. గోదావరి జలాలను మళ్లించే ప్రాంతం, మళ్లించిన జలాలను వినియోగించుకునే ప్రదేశం రెండూ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నందున.. మళ్లించిన గోదావరి జలాలకుగానూ కృష్ణా జలాల్లో అదనంగా దక్కే 45 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్‌కే దక్కాలని తేల్చిచెప్పారు. గోదావరి నుంచి 80 టీఎంసీలను మళ్లిస్తే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా బేసిన్‌లో 45 టీఎంసీల లభ్యత అదనంగా ఉందన్నది వాస్తవమేనా అని తెలంగాణ న్యాయవాది ప్రశ్నించగా.. ఆ అంశాన్ని ట్రిబ్యునల్ తేల్చాలని గోయల్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 11వ షెడ్యూలులో ఏఎమ్మార్పీ (ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు), ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ)లను గుర్తించలేదని తెలిపారు. ఎస్సెల్బీసీ పూర్తయ్యేంత వరకూ ఏఎమ్మార్పీ ద్వారా నీటిని వాడుకోవచ్చునని, ఎస్సెల్బీసీ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు జల విస్తరణ ప్రాంతం నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలనే ప్రతిపాదన ఉందని చెప్పారు.మీరు రూపొందించిన ప్రాజెక్టుల నిర్వహణ నియమావళిలో విభజన చట్టంలో 11వ షెడ్యూలులోని ప్రాజెక్టులను చేర్చారని, కానీ నెట్టెంపాడు ఎత్తిపోతలను ఎందుకు చేర్చలేదని తెలంగాణ న్యాయవాది అడగ్గా.. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, సాగర్‌కు మాత్రమే ఆ నియమావళిని రూపొందించానని గోయల్ చెప్పారు. జూరాల ప్రాజెక్టు నుంచి మిగులు జలాలను నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా తరలిస్తారని ఎత్తిచూపారు.

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యందే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)



న్యాయ వ్యవస్థ, న్యాయవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీఈటీ తరహాలో విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలను గుర్తించే వారిని కచ్చితంగా నియమించుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలు పట్టుబడితే యాజమాన్యాల్ని బాధ్యుల్ని చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్‌లో హోంశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగుతోందని, ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా 4 కోట్ల ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే బాధ్యత తమదని చెప్పారు.నాడు పోలీసలు రాజకీయ ఒత్తిళ్లు, ఆదేశాల మేరకే పని చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పైరవీలకు తావు లేకుండా సమర్థతను బట్టి వారికి తగు హోదా కల్పించామని చెప్పారు. పైరవీలకు ఆస్కారం లేకుండా పాలనను దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేశామన్నారు. "నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకప్పుడు, హత్యలు, రేప్‌లు, ఆర్థిక నేరాలు ఉండేవి. ఇప్పుడు సైబర్, డ్రగ్స్ నేరగాళ్లు కనిపిస్తున్నారు. వీరిని కట్టడి చేసేందుకు కఠినంగా వ్యవహరించాలి. అలాగే, ఇప్పుడు బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీలు చేసిన వారు కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరుతున్నారు. ఆక్టోపస్, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ తరహాలో వీరిలో కొందరికి డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వండి" అని సూచించారు. సైబర్ నేరాల్లో గత ఏడాది రూ.12 కోట్లు రికవరీ చేస్తే ఈ ఏడాది రూ.100 కోట్లు చేశారని తెలిపారు. ప్రమాదకర సింథటిక్ డ్రగ్స్ తెలంగాణను పట్టిపీడిస్తున్నాయని, అందుకే టీజీ న్యాబ్ ఏర్పాటు చేశామని, వందలాది మంది సిబ్బందిని కేటాయించామని, దాంతో, మత్తు పదార్థాలు విక్రయించే వారు రాష్ట్రంలోకి రావాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ వ్యసనం కాలేజీల్లోనే కాకుండా స్కూళ్లకూ పాకిందని, పిల్లలు మత్తుకు బానిసలైతే అభివృద్ధికి భంగం కలుగుతుందని, దీనిపై విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

డాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలెయ్యండి

పోలీస్ స్టేషన్లకు వచ్చి డాబు, దర్పం ప్రదర్శించే వారిని నిర్దాక్షిణ్యంగా లోపలెయ్యాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. "పోలీసులు బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీగా ఉండమని కాదు. బాధితులకు, అన్యాయం జరిగిన వారు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి న్యాయం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి. కబ్జాకోరులు, హంతకులు, ఆర్థిక నేరగాళ్లతో ఫ్రెండ్లీగా ఉండమని కాదు" అని స్పష్టం చేశారు. కొందరు పోలీసుల తీరుతో అందరూ విమర్శలు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజా ప్రతినిధి కూడా మర్యాదగా వ్యవహరించాలని, వాళ్లు అమర్యాదగా వ్యవహరించినప్పుడు మీరు మర్యాదగా ఉంటే కొన్ని సందర్భాల్లో చేతగానితనంగా సమాజానికి సందేశం ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. నేరగాళ్లు ఎంతవారైనా.. రాజకీయ నాయకులైనా హోదాతో సంబంధం లేకుండా లోపలెయ్యాలని నిర్దేశించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా తీసుకున్నామని, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు పెంచుతామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

## మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌కు 50 రోజులు

### ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా.. 75% వినతుల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' శుక్రవారంతో 50 రోజులు పూర్తిచేసుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట తన నియోజకవర్గం మంగళగిరిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన లోకేశ్.. క్రమంగా ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న బాధితుల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేందుకు ఉదయం 8గంటలకే ప్రజాదర్బారుకు హాజరవుతున్నారు. అర్జీదారులను నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, వారి గోడు వింటూ, వినతులు స్వీకరిస్తున్నారు. సోషల్‌మీడియా ద్వారా వచ్చే విజ్ఞప్తులనూ పరిశీలించి, పరిష్కార మార్గాలు చూపుతున్నారు. గడచిన 50రోజుల్లో 5,810 విజ్ఞప్తులు అందగా, 4,400(75%) అర్జీలను పరిష్కరించారు. 1,410 పరిశీలన దశలో ఉన్నాయి. భూ వివాదాలకు సంబంధించి, 1,588 విజ్ఞప్తులు అందగా, 1,770 పరిష్కరించారు. హోంశాఖకు చెందిన 1,276 వినతులు రాగా, 1,158 పరిష్కరించారు. ఉద్యోగాల కోసం 800 దరఖాస్తులు అందగా, అర్హతలను బట్టి 347మందికి త్వరలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయాన్ని పరిశీలిస్తున్నారు. పింఛన్ల కోసం 350 అర్జీలు అందగా, త్వరలో పరిష్కారం చూపనున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## సర్కారును ఎలా ఎదుర్కొందాం?

హైదరాబాద్: అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్షం కీలక భేటీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఈ నెల 8న (ఆదివారం) మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే ఈ భేటీకి రావాల్సిందిగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొందరు ముఖ్య నేతలను ఆహ్వానించనున్నారు. అసెంబ్లీ ఉభయ సభల్లో లేవనెత్తాల్సిన అంశాలపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత హాజరుకావాలంటూ సీఎం రేవంత్ చేస్తున్న వ్యాఖ్యలపై ఈ భేటీ సందర్భంగా కేసీఆర్ తన మనోగతాన్ని వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. 9న జరిగే శాసనసభ బీఏసీ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించే ఎజెండాలోని అంశాలను బట్టి కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యేదీ, లేనిదీ స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తమ గొంతునొక్కారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనూ అదే రకమైన పరిస్థితి తలెత్తితే ఎలా ఎదుర్కోవాలన్న వ్యూహంపైనా బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది.

## గంటకు 1,100 కిలోమీటర్ల వేగం!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: భారతదేశ రవాణా వ్యవస్థలో సరికొత్త శకం మొదలుకాబోతున్నది. విమాన వేగంతో పోటీపడి ప్రయాణించే హైపర్‌లూప్ వ్యవస్థ ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది. చెన్నై సమీపంలో 410 మీటర్ల హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ పూర్తయ్యింది. ఇందుకు సంబంధించిన వీడియోను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఐఐటీ మద్రాస్, రైల్వే శాఖ కలిసి ఈ ట్రాక్‌ను నిర్మించాయి. అధునాతన హైపర్‌లూప్ సాంకేతికతను దేశంలో అభివృద్ధి చేసేందుకు ఐఐటీ మద్రాస్‌లో 'ఆవిష్కార్' పేరుతో 76 మంది విద్యార్థులతో కూడిన ప్రత్యేక బృందం, ఐఐటీ మద్రాస్‌లోనే స్థాపించిన 'టూటర్' అనే స్టార్టప్ పని చేస్తున్నాయి. టెస్ట్ ట్రాక్ పూర్తి కావడంతో ఈ సాంకేతికతను పరీక్షించడం కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. హైపర్‌లూప్ పాడ్‌లు మధ్యలో ఎలాంటి స్టాప్‌లు లేకుండా ఆరంభ స్టేషన్ నుంచి గమ్యస్థానానికి ప్రయాణిస్తాయి. అందుకే వీటిని ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్ట్‌గా ఏర్పాటుచేసేందుకు అంతర్జాతీయంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన దేశంలో ముంబై-పుణె కారిడార్‌లో మొదటి హైపర్‌లూప్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. రోడ్డు ప్రయాణానికి మూడు గంటలు పట్టే ఈ రెండు స్టేషన్ల మధ్య హైపర్‌లూప్‌లో 25 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. ఆ తర్వాత చెన్నై %-% బెంగళూరు, ఢిల్లీ %-% చండీగఢ్ మధ్య కూడా హైపర్‌లూప్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలు ఉన్నాయి. పుణెకు చెందిన క్విన్‌ట్రాన్స్ హైపర్‌లూప్ అనే అంకుర సంస్థ కూడా హైపర్‌లూప్ కార్గో వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నది.

**ఏమిటీ హైపర్‌లూప్ టెక్నాలజీ?**

హైపర్‌లూప్ అనే హైస్పీడ్ రవాణా వ్యవస్థ ఆలోచన 2012లో మొదటిసారి టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మదిలో పుట్టింది. తక్కువ పీడనం ఉండే ట్యూబ్(భారీ పైప్‌లైన్ లాంటిది)లో చిన్న పాడ్(రైలు బోగీ లాంటిది)ల ద్వారా ఈ ప్రయాణం కొనసాగుతుంది. ఒక్కో పాడ్‌లో 24 నుంచి 28 మంది ప్రయాణించవచ్చు. అయస్కాంతాలతో ఒత్తిడి కలిగించి, రాపిడి(ఫ్రిక్షన్) తగ్గించడం ద్వారా అత్యంత వేగంతో ఈ పాడ్‌లు ఒక చోట నుంచి మరో చోటకు ప్రయాణిస్తాయి. గంటకు 1,100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉండేలా హైపర్‌లూప్ వ్యవస్థను రూపొందిస్తారు. హైపర్‌లూప్ వ్యవస్థ ప్రయాణ వేగాన్ని గణనీయంగా పెంచడంతో పాటు ఇంధన అవసరాన్ని తగ్గిస్తుంది.

# కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిన అంబేద్కర్‌ను నాటి నుంచి నేటి వరకు అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై అక్కసుతోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్‌లోని మహానుభావుడి 125 అడుగుల విగ్రహాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని, వర్ధంతి నాడు దండ వేయడం కాదు కదా..? కనీసం శుభ్రం కూడా చేయకుండా వదిలేసి కుసంస్కారాన్ని చాటుకున్నదని నిప్పులు చెరిగారు. బోధించు, సమీకరించు, పోరాడు అని చెప్పిన అంబేద్కర్ మార్గంలో కేసీఆర్ సబ్బండ జనులను ఏకంచేసి ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణను సాధించి పదేండ్లలో అన్నింటా ముందుంచారని, హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తుతో బాబాసాహెబ్ మహా విగ్రహాన్ని నిర్మించి ఆయన మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ సమక్షంలో ఆవిష్కరించారని గుర్తుచేశారు.తెలంగాణ పాలనా సౌధం సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరుపెట్టి సమున్నతంగా గౌరవించారని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాస్తూ పాలనసాగిస్తున్నదని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, పార్టీ ముఖ్యులతో కలిసి బాబా సాహెబ్ చిత్రపటం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌పై, బీఆర్ఎస్‌పై కోపంతోనే సీఎం రేవంత్‌రెడ్డి అంబేద్కర్ జయంతి, వర్ధంతి, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అతి ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలేదని చెప్పా రు. అక్కడికి వెళ్లి శుభ్రం చేసి నివాళులర్పిద్దామనుకున్న తమపై నిర్బంధం విధించి అడ్డుకుంటుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితబంధుకు బదులు అభయహస్తం స్కీం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రేవంత్‌రెడ్డి, ఏడాదైనా ఎందుకు తేలేదని కేటీఆర్ నిలదీశారు. విద్యతోనే వికాసం వస్తుందని నమ్మి కేసీఆర్ ప్రభు త్వం అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం తెచ్చి ఏడువేల మం ది దళితబిడ్డల విదేశీ చదువులకు బాటలు వేసిందని గుర్తుచేశారు. కానీ వారికి రెండో విడత స్కాలర్‌షిప్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. వారు విదేశాల్లో అల్లాడుతుంటే పట్టించుకోని సర్కారు, దళితబంధు అడిగిన వారిపై కేసులు పెడుతున్నదని దుయ్యబట్టారు. 'ఇదేనా అంబేద్కర్‌కు ఈ సర్కారు ఇచ్చే నివాళి? ఇదేనా దళితులపై మీకున్న ప్రేమ?' అని నిలదీశారు.

**మేం ఎవరెస్ట్ ఎక్కిస్తే మీరు పాడెక్కిస్తున్నరు**

నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యనందించే కేసీఆర్ వెయ్యి గురుకులాలను స్థాపించారని, నాడు వారిని ఎవరెస్ట్ శిఖరం ఎక్కిస్తే, నేడు రేవంత్ ప్రభు త్వం పాడెనెక్కిస్తున్నదని కేటీఆర్ నిప్పులుచెరిగారు. 12 నెలల్లో 48 మంది గురుకుల విద్యార్థుల మరణమే ఇందుకు నిదర్శమని చెప్పారు. 'దళిత పిల్లలు విద్యనభ్యసిస్తున్న గురుకులాలను నిర్లక్ష్యం చేయడమే మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళా?' అంటూ ప్రశ్నించారు. గురుకులాల స్థితిగతులను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి బీఆర్‌ఎస్వీ గురుకుల బా టను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం, బీఆర్ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, విద్యార్థినేతలపై కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రె స్ ప్రభుత్వ దోపిడీని ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి 12 గంటల పాటు నిర్బంధించిందని దుయ్యబట్టారు.





# అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శం

## ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వల దిన్నె జంబయ్య

**కే టి దొడ్డి మండలం:- (డైలీ రిపోర్ట్):** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కే టి దొడ్డి మండల కేంద్రంలోని,మరియు గువ్వలదిన్నె గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో అనగారిన అట్టడుగున ఉన్న వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆయన అందించిన ఫలాలే నేడు అట్టడుగు వర్గాలు అనుభవిస్తున్నాయని ఉన్నత పదవులను అధిరోహిస్తున్నాయని తెలిపారు. మనదేశంలో భారత రాజ్యాంగం ప్రకారమే ఏ విధులైన నిర్వర్తించాల్సి ఉందన్నారు. భారతదేశం ఉన్నంతకాలం బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు తాయప్ప,నక్కలి నర్సింలు,చిన్న వీరప్ప,నర్సిములు, గోపి,శివతదితరులు పాల్గొన్నారు.







## ఆందోల్ మాజీ శాసనసభ్యుడు చంటి క్రాంతి కిరణ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినులకు పండ్ల పంపిణీ చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు మోట్లకుంట సంగమేశ్వర్

**రాయికొడ్ డిసెంబర్,6 డైలీ రిపోర్ట్:** ఆందోల్ మాజీ శాసన సభ్యుడు చంటి క్రాంతి కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రోజున రాయికొడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు రాయికొడ్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు మొట్లకుంట సంగమేశ్వర్ పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే నేటి పౌరులు అన్నారు.అంతే కాకుండా ఎక్కడి నుంచి మి లక్ష్యాయాల సాధన కోసం తల్లి దండ్రులను విడిచి ఉన్న మీరు చదువే లక్ష్యంగా పెట్టుకొని అత్యున్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు.మహిళలు కూడా అన్ని రంగాలలో ముందుండాలన్నారు.సమాజములో ఎలాంటి అవరోదనలకు కృంగిపోకుండ సమాజం తలెత్తుకునేల ఒక్క అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు.రాబోయే 10 వ తరగతి పరీక్షలో మంచి ఫలితాలను సాధించి మి ప్రతిభను కనబరుచుకోవలన్నారు. ఈ కార్యక్రమములో పలువురు బీ,అర్,ఎస్ యువనాయకులు కస్తూర్బా బాలికల వసతి గ్రహం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలి

### జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి



**సంగారెడ్డి బ్యూరో రవీంద్ర డిసెంబర్ 06 (డైలీ రిపోర్ట్):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంగారెడ్డి మహిళ పోలీస్ స్టేషన్ ను కిశోర బాలికలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి మాట్లాడుతూ బాలికలు శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలను మరియు అవగాహన కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని తెలియజేశారు. సరైన పోషకాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించి ఉన్నత అభివృద్ధి సాధించాలని సూచించారు.హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 ,181 ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీల మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలను మరియు చట్టాలను ,శిక్షలను వివరించారు.18 సంవత్సరాలలోపు బాల బాలికలు విద్య మీద దృష్టి పెట్టాలి అని సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా వుండాలి అని తెలియ జేశారు.100 నెంబర్ నీ ఉపయోగించుకోవాలి అని సూచించారు. భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సునీత బాయ్, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి , సఖి సి ఏ కల్పన, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు,భరోసా సమన్వయ కర్త దేవా లక్ష్మి,పోలీస్ ఉమెన్ శాఖ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు .అదే విధంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని కె లలిత కుమారి మరియు విద్యార్థినులు భరోసా సెంటర్ సందర్శించారు.

## రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు

**సంగారెడ్డి :(డైలీ రిపోర్ట్)07డిసెంబర్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న ప్రపంచ మేధావి డా. బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్బంగా పోతిరెడ్డిపల్లి శిల్ప వెంచర్, అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు అంబేద్కర్ కాలనీ వాసులు. ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్,మహేంద్ర ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సహా కార్యదర్శి గడ్డం పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల అంబేద్కర్ కాలనీ వాసులు బర్ల శంకర్, విట్టల్, ఎలీషా, రాములు, సంగన్న, నరేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.





## మాదారంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### ఆయన ఆశయాలను అందరం కొనసాగించాలి...

### సురేందర్ గౌడ్ మాదారం మాజీ సర్పంచ్ ..

**సంగారెడ్డి జిల్లా/పటాన్చెరు బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** అంటరానితనాన్ని రూపుమాపి అన్ని వర్గాల సమానత్వం కోసం జాతిని జాగృతం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మాదారంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికి సమానత్వం, సౌభ్రాతత్వం, రిజర్వేషన్లు అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే తలంపు తో రాజ్యాంగాన్ని రూపొందించాడని తెలిపారు, సమాజంలో సామాజిక అసమానతలు రూపుమాపితేనే అభివృద్ధి పథంలో పయనిస్తామని నమ్మి ఆనాడే రాజ్యాంగంలో బడుగు వర్గాలకు ప్రాధాన్యతనిచ్చిన అంబేద్కర్ గారి ఆశయ సాధనకు నేటి సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గౌడ్ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రకరణ్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**సంగారెడ్డి/కంది , డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఇంద్రకరణ్ గ్రామంలోని అంబేద్కర్ సామూహిక భవనం ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ గ్రంధాలయ చైర్మన్ నరహరి రెడ్డి , మాజీ ఎంపీటీసీ చేంద్రి శ్రీనివాస్ ,వార్డు సభ్యులు, పలువురు సంఘాల నేతలు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాప డానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను వారు కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాధించడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాంతాల నుంచి 24,408 మంది భారతీయులు, విదేశీయులను సురక్షితంగా తరలించాం

### విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడి.

### లి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.


**ఢిల్లీ/ ఏలూరు, డిసెంబరు 6 (డైలీ రిపోర్ట్):** గడిచిన ఐదేళ్లలో ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, సూడాన్, ఇజ్రాయెల్, హైతీలలో యుద్దాల వల్ల చిక్కుకుపోయిన 24,017 మంది భారతీయులు, 391 మంది విదేశీ పౌరులను మొత్తం 24,408 మందిని సురక్షితంగా తరలించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్ సభలో ప్రకటించారు. గత ఐదేళ్లలో వివిధ అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించడానికి దౌత్యపరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆపరేషన్ గంగా కార్యక్రమంలో భాగంగా ఉక్రెయిన్ నుంచి 682 మందిని, ఆపరేషన్ కావేరీలో భాగంగా సుడాన్ నుంచి106 మందిని, ఆపరేషన్ అజయ్ లో భాగంగా ఇజ్రాయిల్ నుంచి 45 మందిని



ఏపీకి చెందిన మొత్తం 833 మందిని సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు మంత్రి బదులిచ్చారు.యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 2021 నుంచి ఇప్పటి వరకు రూ.181.46 కోట్లు ఖర్చు చేశామని, విదేశాలలో ఉన్న భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అక్కడ చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా తరలించడానికి భారత ప్రభుత్వం దౌత్య మార్గాల ద్వారా ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతుందని మంత్రి తెలిపారు.గత ఐదేళ్లలో అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల్లో అనవసరమైన ప్రయాణాలను నివారించేందుకు భద్రతా మార్గదర్శకాల మేరకు భారతీయులను హెచ్చరించడానికి, ముఖ్యంగా అస్థిర ప్రాంతాలలో పరిణామాలకు అవసరమైన విధంగా ప్రభుత్వం సలహాలను జారీ చేస్తుందని, విదేశాలలో ఉన్న భారతీయులు ఎప్పటికప్పుడు సంప్రదించడానికి వీలుగా భారతీయ మిషన్లు హెల్ప్ లైన్ నెంబర్లు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# జర్నలిస్ట్ ల పై దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి






**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 6 (డైలీ రిపోర్ట్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటనలో వెలుగు జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఇతర పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. టీయూడబ్ల్యూజే- ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైజల్ సూచన మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్ కు వినతి పత్రం సమర్పించారు.

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ..**

జిల్లా పౌర సంబంధాల అధికారి పిలుపు మేరకే జిల్లా కేంద్రం నుంచి జోగిపేట నుంచి ఇతర ప్రాంతాల నుంచి మంత్రి పర్యటనను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు తరలి వెళ్లారని అన్నారు. అయితే ఫోటో జర్నలిస్టులు ఫోటోలు తీస్తున్నప్పుడు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారని ఇదంతా వీడియోలో స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణ ఎంతగా నచ్చచెప్పినప్పటికీ వినిపించుకోకుండా అక్కడ ఉన్న ఇతర పోలీస్ సిబ్బందిని కూడా రెచ్చగొట్టడం బయటికి తీసుకెళ్లండి అంటూ హుకుం జారీ చేయడం జరిగిందన్నారు. మంత్రి పర్యటనకు బందోబస్తు కల్పించడంలో పోలీసులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో, అదే ప్రోగ్రామ్ ను కవర్ చేసేందుకు జర్నలిస్టులు కూడా వచ్చారని పేర్కొన్నారు. తాము మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్టుగా, మీడియా ప్రతినిధులు పని లేక వచ్చినట్టుగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దారుణమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పోలీసుల వైఖరి ఇలాగే ఉంటే, కచ్చితంగా ప్రతిఘటిస్తామని, అడుగడుగునా నిరసన తెలియజేస్తామని యాదగిరి హెచ్చరించారు. తమ సంఘానికి ఉద్యమాలు చేయడం, ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టడం కొత్త కాదని ఆయన తెలిపారు. జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే.ఫైజల్ఆధ్వర్యంలో తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు. అదే క్రమంలో జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేందుకు, జర్నలిస్టుల హక్కులను రక్షించేందుకు కూడా తమ సంఘం వెనుకాడబోదని వెల్లడించారు. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ను కలిసినప్పుడు కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశామని ఆయన వివరించారు. అవసరమైతే ఐక్యంగా ఉద్యమించడానికి తాము సిద్ధమన్నారు. తక్షణమే బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ.. జోగిపేట సీఐ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అంతకు ముందు ఇదే సమావేశంలో మరికొందరు జర్నలిస్టుల పట్ల కూడా డీఎస్పీ, సీఐలు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. పోలీసుల వైఖరి మారకపోతే, తమ సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వెలుగు స్టాఫ్ రిపోర్టర్ అజిత్ మాట్లాడుతూ.. పోలీసుల వైఖరిని ఎండగట్టారు. డిపిఆర్ఓ ఆహ్వానిస్తేనే సమావేశానికి వెళ్ళామని, పోలీసులు బయటకు నెట్టి వేసిన తీరు దారుణంగా, అవమానకరంగా ఉన్నదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరీఫ్, రాష్ట్ర నాయకుడు అన్వర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు మసూద్ ఖాన్, రవి, ఈనాడు శీను, పాండు, డేవిడ్, దండు ప్రభు, దొంతి మహేష్ గౌడ్, సత్య నారాయణ, యాదగిరి, సతీష్, మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





### వివాహ శుభకార్యాలలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్

**శంకర్‌పల్లి డిసెంబర్ 06:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్, మండల పరిధిలో శుక్రవారం సుధాకర్ గార్డెన్, సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లలో జరిగిన వివాహ శుభ కార్యాలలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నసీరుద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్, నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, మున్సిపల్, మండల నాయకులు పాల్గొన్నారు.

## అసైన్ భూముల నుండి మట్టిని తరలిస్తుండగా అడ్డుకున్న రాళ్లకత్వ గ్రామస్తులు

### రెవెన్యూ , పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగా వాహనాలను తీసుకెళ్లిన పోలీసులు



**సంగారెడ్డి జిల్లా/జిన్నారం బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** లిసంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో సర్వేనెంబర్ మహి కన్స్ట్రక్షన్స్ వాళు ృఅసైన్ భూముల నుండి అక్రమంగా మట్టిని దూర ప్రాంతాలకు తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు సమాచారం రెవెన్యూ అధికారులకు మండల స్థానిక అధికారులకు సమాచారం ఇచ్చాము ఈ విషయం పైన మండల తాసిల్దారు గారు ఆర్ ఐ గారు విచారణ జరిపి తగిన మహి కన్స్ట్రక్షన్స్ వాళ్ళని వీరిపై చట్టబద్ధమైన విచారణ జరిపి వీళ్ళ పైన చర్యలు తీసుకోవాలని స్థానిక మండల రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది అలాగే అక్రమంగా తరలిస్తున్న మట్టిని దూర ప్రాంతాలకు తరలిస్తుండగా స్థానిక ఎస్సై మేడం గారికి రాళ్లకతో గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్ఐ మేరం గారు వచ్చి మొరం నడుస్తున్న మూడు టిప్పలను జిన్నారం ఎస్ఐ సీజ్ చేయడం జరిగింది దీనికి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువజన నాయకులు గ్రామస్తులు కోరడం జరిగిందిఇవ్వగా మూడు టిప్పర్ వాహనాలను పోలీసు అధికారులు తీసుకువెళ్లడం జరిగింది.

## అమీన్పూర్ లో కేక్ ఫ్యాక్టరీ షాప్ ని ఓపెన్ చేసిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాణిక్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా/అమీన్పూర్ బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** పటాన్చెరు కాన్స్టెన్సీ లోని అమీన్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ దగ్గర కేక్ ఫ్యాక్టరీని మాణిక్ యాదవ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కేక్ ఫ్యాక్టరీ సభ్యులు ఆంజనేయులు, శ్రీరాములు రఘుపతి మహేష్ శ్రీకాంత్ గణేష్ వినోద్ ఈ కార్యక్రమంలో కేక్ ఫ్యాక్టరీ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వరిగుంతం కృష్ణ




**సంగారెడ్డి జిల్లా/ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ వరిగుంతం కృష్ణ గారు తెలంగాణ యువజన కాంగ్రెస్ మెదక్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీగా కంటెస్టెంట్ చేయడం జరిగింది. అందులో భాగంగా డాక్టర్ వరిగుంతం కృష్ణ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓపెన్ క్యాటగిరిలో ఎలక్టెడ్ కావడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ నాకు ఈ విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్క యూత్ నాయకులకు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు ముఖ్యంగా నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఫింగర్ ప్రింట్ బ్యూరో లో ఎ.ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పింకీ కుమారికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి..

### జిల్లా ఎస్పీ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు..



**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 06 (డైలీ రిపోర్ట్):** ఫింగర్ ప్రింట్ బ్యూరో లో ఎ.ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పింకీ కుమారికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. 2020 తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి చేపట్టిన నియామకాలలో పింకీ కుమారి ఫింగర్ ప్రింట్ బ్యూరో లో ఎ.ఎస్ఐ గా నియామకమై, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర డిజిపి, సి.ఐ.డి, షీకాగోయల్ రాష్ట్ర వ్యాప్తంగా 18- మంది ఫింగర్ ప్రింట్ ఎ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు వెలువరిచారు అన్నారు. పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని, సర్వీసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మరిన్ని పదోన్నతులు పొందాలని ఆశిస్తున్నానని, పదోన్నతి పొందిన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో లక్ష మందికిపైగా రైతులకు రుణమాఫీ కాలేదని సంగారెడ్డి జిల్లా డి హెచ్ పి ఎస్ అధ్యక్షులు ఎస్ గణపతి ఆరోపించారు



జిల్లాలో లక్ష మందికిపైగా రైతులకు రుణమాఫీ కాలేదని సంగారెడ్డి జిల్లా డి హెచ్ పి ఎస్ అధ్యక్షులు ఎస్ గణపతి ఆరోపించారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తయినట్లుగా ప్రకటించడం సరికాదన్నారు సంగారెడ్డి జిల్లాలోని. 80 వేల మందికి పైగా రైతులు మిగిలిపోయారన్నారు. ఇక నాలుగో విడత రుణమాఫీ అయిన రైతుల వివరాలను బయటకు వెల్లడించడం లేదని చెప్పారు. సాంకేతిక సమస్యలతో రుణమాఫీకి రైతులకు ఇకనైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం నుంచి గ్రామాల్లో సర్వే చేయడమే కాక ఆందోళనలు నిర్వహిస్తామని ఎస్ గణపతి అన్నారు అలాగే బ్యాంకు వారు రైతులకు చెరుకు డబ్బులు గానీ సోయాబీన్ డబ్బులు గానీ పత్తి డబ్బులు గానీ అకౌంట్ను డబ్బులు పడగానే హోల్డ్ లో పెట్టి బ్యాంకు వాళ్లు సతాయిస్తున్నారు అలాగే రైతులు ఉన్న ధాన్యాలు సీసీ కి వేస్తే డబ్బులు అకౌంట్ లో పడతాయి ఆ డబ్బులు పడిన తర్వాత బ్యాంకు వాళ్ళు ఓల్డ్ లో పెట్టి ఆ డబ్బులు డ్రా చేసుకోవాలంటే దళారును మధ్యలో పెట్టి లక్షకు 5% కు డబ్బులు డ్రా చేసి ఇస్తున్నారు కర్ణాటక బార్డర్ ఏరియాలో మనూర్ నాగలిగిద్ద కంగటి ఆ ఏరియా రైతులు కర్ణాటక బీదర్లో దానేలు అమ్ముకుంటున్నాటన్నారు దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టి దళారుపైన చర్యలు తీసుకోవాలని ఎస్ గణపతి అన్నారు

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి: బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ





**శంకర్పల్లి డిసెంబర్ 06:(డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా శంకర్పల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఈర్లపలి మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, జర్నలిస్ట్ శ్రీనివాస్, పర్మమేష్, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడా లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



## ఆయన ఆశయాలను అందరం కొనసాగించాలి

## ఈర్ల రాజు ముదిరాజ్ ..

**సంగారెడ్డి జిల్లా/పటాన్చెరు బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** అమీన్పూర్ మండలం పటేల్ గూడా లో భారతీయ జనతా పార్టీ అమీన్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అన్ని విధాలుగా భారతీయ జనతా పార్టీ గౌరవిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఎన్నో కార్యక్రమాలు తీసుకొని ముందుకెళ్లడం జరుగుతుంది అందులో భాగంగానే నరేంద్ర మోడీ ప్రభుత్వం పంచా ప్రాణాలిక పేరుతో ఎన్నో కోట్లు ఖర్చు చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ ప్రజల ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ భారత దేశంలో భారతీయ జనతా పార్టీ ఎంతోమంది మహానుభావులను ఉన్నతమైన స్థానంలో నిలబెట్టి గౌరవించడం జరిగింది అని అన్నారు. ఒక మైనార్టీ నాయకుని ఒక దళిత నాయకుని ఒక గిరిజన నాయకురాల్ని గౌరవిస్తూ రాష్ట్రపతులుగా ఈ దేశానికి



అందించిన ఘనత భారతీయ జనతా పార్టీ అని తెలియజేయుచున్నాను కానీ అదే కాంగ్రెస్ పార్టీ తన ఇంటి వంటామనిషిని పోటీలో నిలబెట్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఓడించడం జరిగింది అన్నారు కాంగ్రెస్ పార్టీకి భారతీయ జనతా పార్టీకి ఉన్న తేడాను ప్రజలు గ్రహించి రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీని అక్కున చేర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి సహకారంలు భారతీయ జనతా పార్టీకి ఇవ్వాలని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు శ్రీహరి,మండల సెక్రెటరీలు రాజ్ కుమార్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, గడ్డం నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు వెంకటేష్, మండల కిసాన్మోర్చా అధ్యక్షులు వీరాంజనేయులు, నాయకులు రాజేందర్ గౌడ్, అడివయ్యా, ఏగౌండ, బూత్ అధ్యక్షులు రాములు, నాగేంద్రబాబు, శివరాజ్, ప్రశాంత్, రామకృష్ణ, జయ విక్రమ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన మండల విద్యాధికారి

**రాయికోడ్ డిసెంబర్,6 డైలీ రిపోర్ట్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా రాయికోడ్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాయికోడ్ మండల ఎం,ఈ,ఓ అంజయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత అన్నారు.అంతే కాకుండా ఏళ్ల క్రితమే భారత దేశ గొప్పతనాన్ని నలుదిశలా చాటేందుకు ప్రయత్నించిన మహా మనిషి అంబేద్కర్ అన్నారు.దేశములో మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో సమాన హక్కులను,సమానత్వాన్ని పొందుపరిచారు అన్నారు. అదే విధంగా బహుజనుల హక్కులను కాలరాయకుండ బహుజనుల రక్షణకై నిరంతరం పోరాడిన మహనీయుడు అని కొనియాడాడు మహిళల కోసం హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఆమోదం కాలేదని ఆయన మంత్రి పదవికి రాజీనామా పెట్టిన మహోన్నతమైన వ్యక్తిగా యావత్ భారత దేశ ప్రజల గుండెలో స్థిరస్తాయిగా స్థానాన్ని సంపాదించుకున్న మహా మేధావి భారత రాజ్యాంగంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి రాజ్యాంగంలో ప్రతి అంశాన్ని పొందుపరిచిన భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన మహా వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమములో రాయికోడ్ మండల మాల మహానీయుల సంఘ అధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షులు విట్టల్, ప్రధాన కార్యదర్శి దుర్గారామ్, శ్రీను,పాండు,నాగరాజ్, నరసింహులు, గణేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బి.ఆర్ అంబేద్కర్: కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్



శంకర్‌పల్లి: డిసెంబర్ 06: (డైలీ రిపోర్ట్): భారత రాజ్యాంగ రూపశిల్పి, ప్రముఖ సంఘ సంస్కర్త అయిన డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని శంకర్‌పల్లి మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ మరియు కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ పేర్కొన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి డిసెంబర్ 6వ తేదీ మహాపరి నిర్వాన్ దివస్ సందర్భంగా శుక్రవారం లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసివిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషిచేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. భారతదేశంలోని పేద మరియు అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. లిటిల్ స్టార్ హై స్కూల్ కరస్పాండెంట్ సంజిత్ కుమార్, ప్రిన్సిపల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, ప్రవీణ్ చారి, శ్రీకాంత్, శిరీష, అర్చన పాల్గొన్నారు.

## ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన!.

### బీఆర్ఎస్ జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్

**సంగారెడ్డి జిల్లా/జిన్నారం బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** ప్రభుత్వ అసమర్ధత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు అక్రమ అరెస్టుకు నిరసనగా వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని, అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ మోహన్,మాజీ సర్పంచ్ జనార్దన్,జనరల్ సెక్రటరీ శ్రీధర్ గౌడ్,విలేజ్ ప్రసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, యువత అధ్యక్షులు అది రామకృష్ణ, భ్రమెన్ దర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, పాషా,యాదయ్య,రమేష్, బిక్షపతి, నిఖిల్ గౌడ్, రాకేష్ తదితరుల ను అరెస్ట్ చేయడం జరిగింది .






## సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**శంకర్‌పల్లి: సాంబార్ 06:(డైలీ రిపోర్ట్):** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 21 కోట్ల 41 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు బిసొల్ల సంధ్య రాణి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## గుమ్మడిదల మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సంగారెడ్డిజిల్లా/గుమ్మడిదల బ్యూరో: డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** గుమ్మడిదల మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తుడుం శ్రీనివాస్ మండల అధ్యక్షులు నీరు రమేష్ గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు తుడుము రవి ఆర్గనైజర్ సెక్రెటరీ తుంకి సుధాకర్ లక్ష్మణ్ బిజెపి మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాజీ అధ్యక్షులు యాదగిరి రామ్ రెడ్డి కానుకుంట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్ ఐలయ్య మైనార్టీ సంఘం నాయకులు అయుబ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## అమీన్పూర్ లో కేక్ ఫ్యాక్టరీ షాప్ ని ఓపెన్ చేసిన అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

**సంగారెడ్డి జిల్లా/అమీన్పూర్ బ్యూరో డిసెంబర్ 6 (డైలీ రిపోర్ట్):** పటాన్చెరు కాన్స్టెన్సీ లోని అమీన్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ దగ్గర కేక్ ఫ్యాక్టరీని అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ఈర్ల రాజు ముదిరాజ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కేక్ ఫ్యాక్టరీ సభ్యులు ఆంజనేయులు, శ్రీరాములు రఘుపతి మహేష్ శ్రీకాంత్ గణేష్ వినోద్ ఈ కార్యక్రమంలో కేక్ ఫ్యాక్టరీ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు శుభాకాంక్షలు: మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



**శంకర్పల్లి డిసెంబర్ డిసెంబర్ 0 :(డైలీ రిపోర్ట్):** తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతనంగా ఎన్నికైన చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ విజయం సాదించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చేవెళ్ల - కార్తీక్ రెడ్డి, షాబాద్ - సురేందర్, నవాబ్ పేట - శేఖర్, శంకర్‌పల్లి - ప్రశాంత్ రెడ్డి, మొయినాబాద్ - విగ్నేష్ రెడ్డి లు భారీ మెజార్టీతో గెలిచారు. నూతనంగా గెలిచిన అభ్యర్థులందరికి చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి శు భాకాంక్షలు తెలియజేశారు .అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తప్పకుండా ఉన్నత గుర్తింపు ఉంటుందని అన్నారు. చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి మొత్తుకుపల్లి మహిపాల్ మరియు మండలాల వారీగా విజయం సాధించిన అధ్యక్షులు తెలంగాణ ప్రజల న్యాయం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్ , మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707